www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 12 | డిసెంబర్ | 2024 పేజీలు 8

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు మృతి

- మందుపాతర పేల్చిన మావోయిస్టులు, ఇద్దరు జవాన్లకు గాయాలు
- ఇన్‌ఫార్మర్ నెపతంతో బిజేపి నేతను కిరాతకంగా చంపిన మావోయిస్టులు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ అడువుల్లో బుధవారం పోలీసులు మావోయిస్టుల నడుమ ఎదురు కాల్పులు జరిగాయి. ఆ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగలూరు అటవీ ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు మావోయిస్టుల దళం తారసపడింది. లొంగిపోవాలంటూ హెచ్చరించినప్పటికీ మావోయిస్టులు ఎదురు కాల్పులకు దిగడంతో ఇరు వర్గాల మధ్య సుమారు రెండు గంటల పాటు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందగా, మందుగుండు సామాగ్రి, తుపాకులను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా అదే రాష్ట్రంలో పెద్దకొర్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు వేర్వేరు చోట్ల రెండు మందుపాత్రలు పేల్చారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లకు తీవ్రగాయాలు కాగా, వారిని బీజాపూర్ ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు.

**బిజేపి నేత హత్య....**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులు

మిగతా 2లో..

# స్థానిక సమరానికి సన్నద్ధం..!




- ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం
- స్థానిక సమరంపై రాజకీయ పార్టీల దృష్టి



**ప్రజాపక్షం/ఖమ్మం :** స్థానిక సమరానికి రంగం సిద్ధమవుతుంది. ఇప్పటికే దాదాపు 11 మసాలుగా గ్రామ పంచాయతీలకు పాలక వర్గాలు లేవు. ఎంపిటిసి, జెడ్పిటిసిలు కూడా పదవి కాలం ముగియడంతో మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. జనవరి మాసంలో ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది. తొలి దశలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. 2019 జనవరి మాసంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు

మిగతా 2లో..

## పైసలిస్తేనే అనుమతులు..!



- అవినీతికి పాల్పడుతున్న ఓ ఉన్నతాధికారి
- అక్రమాన్ని సక్రమం చేస్తున్న వైనం
- ఖమ్మంరూరల్‌లో యథేచ్ఛగా భవనాల నిర్మాణల్లో నిబంధనల ఉల్లంఘన
- అధికారులు దృష్టిసారించాలని ప్రజల వేడుకోలు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలో భవన నిర్మాణ అనుమతుల మాటున అక్రమాలపర్వం యథేచ్ఛగా సాగుతుంది. ఓ ఉన్నతస్థాయి అధికారి ఇద్దరు ప్లానర్ల ద్వారా అవినీతికి పాల్పడతున్న తీరు విస్తుగొల్పుతుంది. అన్ని సక్రమంగా ఉండి అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే రాని అనుమతులు ఆ ఇద్దరి వద్దకు వెలితే వస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. అలాగే భవన నిర్మాణాల్లో జరిగిన నిబంధనల ఉల్లంఘనపై చర్యలకు బదులు అమ్యామ్యాలు తీసుకుని అక్రమాన్ని సక్రమం చేస్తున్నారు. అధికారులు అశీస్సులను ఆసరాగా చేసుకొని, బిల్డర్లు, బడాబాబులు నిబంధనలకు తీలోదకాలు ఇస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఈ వ్యవహారంపై ఏసీబీ దృష్టి సారిస్తే తప్ప ఆగే పరిస్థితులు కనిపించడం లేదు.

**లోపించిన పారదృకత...**

భవన నార్మాణ అనుమతులలో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయడానికి, గత ప్రభుత్వం టిఎస్‌బిపాస్‌ను తీసుకువచ్చింది. అనుమతులన్ని పారదర్శకంగా ఇవ్వాలని అందుకు ఓ ఉన్నత స్థాయి అధికారికి బాధ్యతలను అప్పగించింది. కానీ సదరు అధికారి అనుమతుల మాటున అమ్యామ్యాలకు తెరలేపారు. అంతేకాకుండా నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి. అనుమతులలో లొసుగులను అడ్డం పెట్టుకుని, అక్రమాలను సక్రమం చేస్తూ అందినకాడి దండుకుంటున్నారు. ఈ పనులను చక్కబెట్టేందుకు ఇద్దరు ప్లానర్ల ద్వారా చక్కదిద్దుకుంటున్నారు. అనుమతులైన, అక్రమ భవన నిర్మాణాల్లో లోపలైనా..సారు తరుపున ఆ ఇద్దరు మాట్లాడి స్వకార్యంతో పాటు స్వామికార్యాన్ని సైతం చేస్తున్నారు. ఇందులో మాత్రం సార్ కొంత నిజాయితీని కనబరుస్తున్నారు... తనకు

మిగతా 2లో..

## గ్రూప్ 2 పరీక్షలు పక్కాగా నిర్వహించాలి




- ఈనెల 15, 16న రెండు సెషన్లలో పరీక్షలు
- 28101 మంది అభ్యర్థులకు 85 పరీక్షా కేంద్రాలు
- గ్రూప్ 2 పరీక్షలపై అదనపు కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి గ్రూప్ 2 పరీక్షా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు

మిగతా 2లో..

# స్థానిక సమరానికి సన్నద్ధం..!

(మొదటిపేజీ తరువాయి)
జరిగాయి. ఖమ్మంజిల్లాలో 589 గ్రామ పంచాయతీలు ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 479 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్‌కు సంబంధించి 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకు వచ్చింది. ఈ చట్టంలో ఒక రిజర్వేషన్‌ను రెండు దఫాలుగా కొనసాగేవిధంగా నిబంధన రూపొందించారు. ఆ చట్టం ప్రకారమైతే రిజర్వేషన్లలో ఎటువంటి మార్పులు ఉండబోవు. కానీ బిసి జనాభా ప్రాతిపదికన బిసిలకు రిజర్వేషన్లు కేటాయించాలని బిసి సంఘాల నుంచి డిమాండ్ రావడం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిసిలకు సానుకూలంగా స్పందించడంతో ఇప్పుడు బిసి వర్గీకరణ మొదలైంది. వర్గీకరణలో భాగంగా జనాభా ప్రాతిపదికన బిసిలకు కేటాయించే స్థానాలను పెంచాలన్న డిమాండ్ అమలులోకి వస్తే ఖచ్చితంగా రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది. 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించక తప్పని పరిస్థితి. రెండు మూడు నెలల క్రితం వరకు పాత రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని భావించినప్పటికీ ఇప్పుడు ప్రభుత్వ వైఖరి బిసి సంఘాల డిమాండ్‌ను చూస్తే ఖచ్చితంగా రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా అధికార యంత్రాంగం గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేస్తుంది. ఇప్పటికే ఎన్నికల తుది జాబితాలను ప్రకటించడమే కాకుండా ఆయా గ్రామ పంచాయతీలలో ప్రదర్శించి జాబితాపై సవరణలు, విజ్ఞప్తులను స్వీకరించారు. రాజకీయ పక్షాలతో సమావేశం కూడా ఏర్పాటు చేయనున్నారు. రాజకీయ పక్షాలు స్థానిక సమరానికి తమ క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ గత ఎన్నికల్లో ఆశించిన స్థానాలకు గెలవకపోయినా అధికారం అండగా ఈసారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకోవాలని ప్రయత్నిస్తుంది. జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి లతో పాటు కాంగ్రెస్ శాసన సభ్యులు స్థానిక సంస్థల్లో బలం నిరూపించుకుని పట్టు సడల లేదని చూపాలన్న ఆలోచనలో ఉన్నారు. ప్రధాన విపక్షమైన బిఆర్‌ఎస్ సభలు, సమావేశాలతో పాటు ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజలను ఆకర్షించే పనిలో ఉంది. సిపిఐ ఇప్పటికే సిపిఐ మండల స్థాయి సమావేశాలు నిర్వహించి బలమైన గ్రామాల్లో బరిలోకి దిగేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిసారించారు. సిపిఎం మహాసభల నిర్వహణలో ఉంది. ఇప్పటికే గ్రామ, మండల సభలను పూర్తి చేసుకున్న సిపిఎం డివిజన్ మహాసభలను నిర్వహిస్తుంది. ఈనెలలోనే జిల్లా మహాసభలను నిర్వహించబోతుంది. ఈ క్రమంలోనే క్యాడర్‌ను స్థానిక ఎన్నికలకు సమాయత్తం చేస్తుంది. సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ తదితర పార్టీలు తమకున్న బలమున్న చోట పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. మొత్తంగా స్థానిక ఎన్నికల వేడి కనపడుతుంది. పోటీ చేయాలనుకునే వారు రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్నారు. రిజర్వేషన్ సానుకూలంగా వస్తే ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలనుకున్న ఆలోచనలో ఉన్నారు.

# పైసలిస్తేనే అనుమతులు..!

(మొదటిపేజీ తరువాయి)
పరిచయాలు ఉన్న వారి పనులు వెంటనే చేస్తూ...ప్రభుత్వానికి కట్టాల్సిన ఫీజులోను కొంత వెసులుబాటును కల్పిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.

**ఉల్లంఘనపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం...**

ఇల్లు, అపార్ట్‌మెంట్, పరిశ్రమ ఇలా ప్రతి నిర్మాణాలలో చోటు చేసుకుంటున్న ఉల్లంఘనాలపై చర్యలు తీసుకోవడంలో పూర్తి స్థాయి నిర్లక్ష్య వైఖరిని కనబరుస్తున్నారు. అధికారుల సాక్షిగా అనుమతులే లేని పెంట్‌హౌజ్‌లో పుట్టగొడుగొల్లా పట్టుకొస్తున్నాయంటే ఉల్లంఘనలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ పట్టించుకోకుండా ఉదాసీనతను కనబరుస్తున్నట్లు ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనపై పొలిటికల్ నాయకులు సమాచారం ఇస్తే వారి పేర్లను ప్రత్యర్థి పార్టీ నేతలకు చెబుతూ ఘర్షణలకు కారణమవుతున్నారు. సామాన్యులు పూరి గుడిసె కట్టుకుంటే నిబంధనలు లేవని నిర్మాణాలు కూల్చివేస్తున్నారు. అదే బడాబాబులో, బిల్డర్‌లో నిర్మాణం చేపడితే మాత్రం వారితో చీకటి ఒప్పందాలను కుదుర్చుకుంటున్నారు. పేదోడికి చట్టం..పెద్దోడికి చుట్టం అనేలా వ్యవహరిస్తుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అడిగినంత ఇవ్వలేదని ఆగిన పని...**

ఖమ్మం రూరల్ మండలంలోని కార్పొరేషన్ విలీనం అయ్యి..మరల గ్రామ పంచాయతీకి ఆవిర్భవించిన ఓ మేజర్ పంచాయతీలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తన స్థలంలో రెండు ఇండ్లను నిర్మాణం చేసుకున్నాడు. ఇంటి నిర్మాణం కోసం తన మొత్తం ప్లాట్‌కు ప్రభుత్వ చలాన ప్రకారం డబ్బులను కట్టాడు. కానీ ప్లాట్ మొత్తం ఇళ్లు నిర్మాణం చేసుకోకుండా..కొంత స్థలాన్ని వదిలేశాడు. కొంతకాలం తర్వాత అందులో ఓ చిన్నపాటి ఇంటిని నిర్మాణం చేశాడు. దానిని చాలన కట్టి సబ్‌రిజిస్ట్రార్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇంటి నెంబర్ విషయమై ఓ కార్యదర్శిని సంప్రదించగా..ఇందులో కొంత సమస్య ఉన్నది ఇది మా ఉన్నతాధికారి చూడాలని బదులిచ్చాడు. ఆయన మాట ప్రకారమే సదరు ఇంటి యజమాని, సార్‌ను కలిసి పరిస్థితిని వివరించగా.. పరిశీలన చేస్తానని సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో జాప్యం జరుగుతుండగా...అతని మిత్రుడు ఓ ప్లానర్ దగ్గరకు వెళితే పనవుతుందని, సలహా ఇచ్చాడు. దీంతో ప్లానర్ కలిసిన యజమానిని డబ్బులు ఇస్తే పనవుతుందని చెప్పాడు. దీనిపై సదరు యజమాని అడిగినంత ఇచ్చుకోలేనని చెప్పడంతో పని పక్కన పెట్టేసిన వైనం తాజాగా చోటు చేసుకుంది.

# గ్రూప్ 2 పరీక్షలు పక్కాగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)
రెండు సెషన్లలో గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయని వాటిని సజావుగా జరిపేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఖమ్మంజిల్లాలో 28101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కానున్నారని వారి కోసం జిల్లాలో మొత్తం 85 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఇద్దరు రీజినల్ కో ఆర్డినేటర్ల ఆధ్వర్యంలో 85 పరీక్షా కేంద్రాలు పని చేస్తాయన్నారు. విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వి. చిన్నయ్య, రీజినల్ కో ఆర్డినేటర్ 1గా 40 పరీక్షా కేంద్రాలు, ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్, రీజినల్ కో ఆర్డినేటర్ 2గా 45 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ పని చేస్తుందని తెలిపారు. ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపిడివోలను జాయింట్ రూట్ అధికారులుగా, మూడు నుంచి ఐదు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు తహసీల్దార్లను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులుగా నియమించామన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. డిసెంబర్ 14న పరీక్షల నిర్వహణపై పరీక్షా కేంద్రాల వారీగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు సమావేశాలు నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర, కిటికీలు, చెట్లు ఏమైనా ఉన్నాయా పరిశీలించాలన్నారు. ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. అభ్యర్థులను ఉదయం సెషన్‌లో 8.30 నుంచి మధ్యాహ్నం సెషన్‌లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటును ఉదయం సెషన్ 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ 2.30 గంటలకు మూసివేస్తామని ఆ తర్వాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య శిబిరాలను, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టిసి ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి సకాలంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరేలా చూడాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగానే వెళ్లి చెక్ చేసుకునేలా ప్రచారం చేయాలన్నారు. అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పెన్‌డ్రైవ్, బ్లుటూత్, జ్యూయలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రిని తీసుకు రావడానికి వీలు లేదని చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని తెలిపారు. పోలీస్ బందోబస్తుతో ప్రశ్నా పత్రాల తరలింపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని, అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్లు వచ్చాయని వాటిని సరైన అభ్యర్థులకు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ రాజేశ్వరి, ఏసిపి ఎన్. నర్సయ్య, రీజినల్ కో ఆర్డినేటర్లు డా॥ వి. చిన్నయ్య, డా॥ జి. రాజ్ కుమార్, డిఎంఅండ్‌హెచ్‌వో బి. కళావతిబాయి, కలెక్టరేట్ ఏవో అరుణ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, రవాణా శాఖ, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎంపిడివోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ మావోయిస్టు మృతి

(మొదటిపేజీ తరువాయి)
బిజెపి నేతను అతి కిరాతకంగా హత్య చేశారు. బీజాపూర్ జిల్లా సోమరపల్లి గ్రామానికి చెందిన బిజెపి నేత మండోరామ్ గత కొంత కాలంగా పోలీస్ ఇన్ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నారని భావించిన మావోయిస్టులు ఆయనను అతిదారుణంగా హతమార్చి భయానక వాతావరణాన్ని సృష్టించారు. ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యంలో యుద్ధ వాతావరణం నెలకొంది. వరుస ఘటనలో ఆ ప్రాంతం అట్టుడికిపోతోంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌గఢ్ అడవుల్లోని నుండి తలదాచుకునేందుకు మావోయిస్టులు తెలంగాణలోనికి ప్రవేశించే అవకాశం ఉన్నదని ఇంటిలిజెన్సీ నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో ఇరు రాష్ట్రాల పోలీసులు అప్రమత్తమై నిఘా పెంచారు.

## మధిరలో సిఎం కప్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాపక్షం/ మధిర : మధిర మున్సిపాల్టీ పరిధిలోని ఇండోర్ స్టేడియంలో సిఎం కప్ టోర్నమెంట్‌ను మున్సిపాల్టీ చైర్‌పర్సన్ మొండితోక లత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కప్ టోర్నమెంట్‌లో విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. మర్లపాడు గ్రామానికి చెందిన జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. తహశీల్దార్ రాంబాబు, ఎంఇఓ వై.ప్రభాకర్ చేతుల మీదుగా వారికి బహుమతులను అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, వార్డుకౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వరరావు, ధనికుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పిటి చంటి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తాం



ప్రజాపక్షం/ మధిర : తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు సంఘం డైరీ కృషి చేస్తుందని ఆ సంఘం జనరల్ మేనేజర్ డాక్టర్ కెవి.ప్రసాద్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా మధిరలో గుంటూరు సంఘం డైరీ వారు నూతన పాల శీతల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ సంఘం డైరీ రైతుల పక్షపాతిగా నిలిచిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర చెల్లించటంలో సంఘండైరీ చైర్మన్ దూళిపాళ్ల నరేంద్రకుమార్ ముందుంటారని తెలిపారు. రైతులందరూ నాణ్యమైన పాలు పంపించి సంఘం డైరీ వారు అందిస్తున్న సౌకర్యాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ పొతూరి ఆదినారాయణ, జోనల్ మేనేజర్ ఎం.కొత్తపల్లి నాగప్రభు, పాడి రైతులు, పాలసేకరణ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలి



ప్రజాపక్షం/కొణిజర్ల : భారత రాజ్యాంగం ఏర్పాటు నుండే కురుములకు రాజ్యాధికారంలో అవకాశాలు లేవని కురుముల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కార్యక్రమం ప్రభుత్వం చేసినా వారికి అండగా ఉంటామని జిల్లా కురుమసంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి చిన్నం మల్లేశం , పగడాల మధు అన్నారు. హైదరాబాద్ కోకాపేటలో నిర్మించిన దొడ్డికొమరయ్య కురుమ ఆత్మ గౌరవభవనాన్ని ఈనెల 14 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చే ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కురుమలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎల్‌సి ఎగ్గె మల్లేశం, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ , కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, క్యామ మల్లేశం , మాజీమంత్రి రవన్న హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డి సాంబయ్య, బండారు పుల్లయ్య, కొణిజర్ల గొర్రెల కాపర్ల సహకారసంఘం అధ్యక్షుడు చింతల ఎల్లిబాబు , చింతల రామ లక్ష్మణులు , రొంటె వెంకన్న , తద్దె నాగేశ్వరరావు , కృష్ణయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## మండలస్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం



ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలను స్పెషల్ అధికారి రుక్మిణి దేవి, స్థానిక ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంఈఓ జుంకీలాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆనందోత్సాహాలతో తెలంగాణ గేయాన్ని ఆలపించారు. క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలు ముగిశాయని, అక్కడ ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయిలో పోటీలు ప్రారంభించామని, మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి పంపిస్తామని అన్నారు. సీఎం కప్ ద్వారా విద్యార్థులు, యువకులు తమ ప్రతిభను సత్తాను చాటుకోవచ్చని, మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎదగాలని, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జుంకీలాల్, ఎంపీఓ తులసీరామ్, హెడ్మాస్టర్లు లక్ష్మీ నరసయ్య, మీరా సాహెబ్ టీచర్లు శ్రీనివాస్ పిఈటి లు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికితీసేందుకే క్రీడా పోటీలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్

**సిఎం కప్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్**

అగస్త్య తెలిపారు. ఖమ్మం సర్దార్ పటేల్ మైదానంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిర్వహించనున్న సిఎం కప్ క్రీడా పోటీలను ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సిఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తుందన్నారు. ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమన్నారు. కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, ఫుట్‌బాల్, యోగా, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, కోచ్‌లు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకనే అసత్య ప్రచారాలు

**-మాజీ ఎంఎల్‌ఏ సండ్ర**
**- పార్టీ మార్పు ప్రచారానికి ఖండన**



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** తనను రాజకీయంగా ఎదుర్కోలేని కొందరు కాంగ్రెస్ పార్టీ వారు తనపై అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని తనపై వస్తున్న వార్తలు పూర్తిగా తప్పుడు వార్తలని ఖండించారు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య. బుధవారం సండ్ర ఒక ప్రకటనను విడుధల చేశారు. ప్రకటనలోని సారాంశం ఈ విధంగా ఉంది. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి కొరకు కేసీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరానన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలు అభివృద్ధి పనులు ఏ విధంగా జరిగాయో ప్రజలందరికి తెలుసన్నారు. తాను ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని, తన రాజకీయ జీవితం ప్రారంభించిన నాటి నుండి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిత్యం ప్రజల సమస్యల మీద పోరాడుతూ ప్రజల్లో ఉంటూ ప్రజా నాయకుడిగా పనిచేశానన్నారు. జిల్లాల్లో , రాష్ట్రంలో ప్రతి నాయకుడికి తాను ఎంటో, తన వ్యక్తిత్వమేమిటో తెలుసన్నారు. అసత్య ప్రచారాలను సృష్టిస్తూ ప్రజలను తప్పు దోవ పట్టించకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని హితవు పలికారు. కొంతమంది పత్రికా విలేకరులకు స్వేచ్ఛ ఉందని, తెలిసి తెలియకుండా లేనిపోని అసత్య వార్తలు సృష్టిస్తూ, ఆరోపణలు చేసూ ప్రజలను తప్పు దోవ పట్టించకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాలు ప్రజల్లోకి వెళ్ళేలా పనిచేయాలన్నారు.

# ఎస్‌బిఐటిలో విద్యార్థులకు స్వీయ అంచనాలపై పరీక్ష



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యార్థులు తమలోని లోపాలను గుర్తించి దానికి అనుగుణంగా మార్పు చెందితే ప్రగతి పదంలో దూసుకుపోగలరని ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.బుధవారం కళాశాల ప్రాంగణంలో తృతీయ, చివరి సంవత్సరం విద్యార్థులకు సూపర్ సెట్ లాంచ్ ప్యాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థాయి సామర్థ్య పరీక్షలకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి గుండాల కృష్ణ ప్రసంగించారు. ఎప్పటికప్పుడు తమలోని లోపాలను గుర్తించడం ద్వారా వాటిని సరిదిద్దుకునే అవకాశం దొరుకుతుందని తద్వారా పోటీ ప్రపంచంలో నిలబడగలుగుతారని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ సూపర్ సెట్ లాంచ్ ప్యాడ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులను వివిధ కోణాల్లో పరీక్షించి వారి శక్తి సామార్థ్యలపై నివేదికను రూపొందించి విద్యార్థులకు అందిస్తామని ఆమె తెలిపారు. అనేక బహుళ జాతి కంపెనీలు సూపర్ సెట్ రూపొందించిన నివేదిక ఆధారంగా వారి వారి కంపెనీల్లో ఉద్యోగాల్లో ఎంపిక చేస్తారని ఆమె తెలిపారు. సిఎస్ఈ, ఈసిఈ, ఈఈఈ, ఏఐఎంఎల్ విభాగాలకు చెందిన 500 మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ కోడింగ్, అప్టిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లలో నిర్వహించిన ఈ పరీక్షలో సుమారు ఐదువేల కంపెనీలకు తమ విద్యార్థుల ప్రోఫైల్స్ అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. బెంగళూరు కేంద్రంగా నిర్వహించే ఈ సూపర్ సెట్ లాంచ్ ప్యాడ్ గత కొన్ని సంవత్సరాలుగా తమ కళాశాలతో అనుసంధానమైందని తద్వారా ఇన్ఫోసిస్, క్యాప్ జెమిని, టిసిఎస్ వంటి ప్రముఖ కంపెనీలలో తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని రాజ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ సెట్ మేనేజర్ నీలాపాల్, కస్టమర్ సక్సెస్ మేనేజర్ శ్రేయాదాస్, కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్సీ వర్గీకరణపై బహిరంగ విచారణ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ నేడు (గురువారం) ఖమ్మంజిల్లాకు విచ్చేసి షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంజిల్లా కలెక్టరేట్‌లో బహిరంగ విచారణ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విచారణ కమిషన్ డా॥ జస్టిస్ షమీమ్ అక్తార్ చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) లోని షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై వినతులు అందజేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నారాయణపురంలో మహాచండీయాగం



**ప్రజాపక్షం/ తల్లాడ :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో బుధవారం జరిగిన మహా చండీయాగంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. చండీయాగానికి విచ్చేసి సండ్ర వెంకటవీరయ్య, మట్టా దయానంద్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, రాయల రాము, మండల నాయకులు గుర్రం శ్రీను, మొక్క బసవయ్య, వీరారెడ్డి, వేమివెట్టి నాగన్న, భాస్కర్‌రావు, బొడ్డు వెంకటేశ్వర్లు, మూకర ప్రసాద్, వీరమోహన్‌రెడ్డి, దుర్గదేవర వెంకటలాల్, కేతినేని చలపతిరావు, దిరిశాల ప్రమీలరాణి, భక్త బృందం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విచారణ ప్రారంభం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారుల విచారణ ప్రారంభమైంది. బుధవారం నగరంలోని రెండవ డివిజన్ పాండురంగాపురంలో కార్పోరేషన్ సిబ్బంది ప్రజాపాలనలో ప్రజలు అందించిన దరఖాస్తుల జాబితా ఆధారంగా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. వాటిని ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌లో వివరాలను పొందుపరుస్తున్నారు. తొలి విడతలో ఖాళీ స్థలం ఉండి అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, కాలువ నర్సింహారావు, చిన్న మల్లేశం, శీలం శ్రీను, డేగల ఉపేందర్, సిహెచ్ వెంకటేశ్వర్లు, జి. గోపి, చల్లా రాంబాబు, చింతల శ్రీను, రాంబాబు, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సిఎం కప్ క్రీడా పోటీల్లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడా కారులకు బహుమతులు ప్రదానం చేశారు. బుధవారం రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల స్థాయిలో వివిధ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో బి. రాములు మాట్లాడుతూ మండల స్థాయిలో మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు సిఎం కప్ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తొలి రోజు మంగళవారం క్రీడా పోటీలను, రెండవ రోజు బుధవారం అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుంచి 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఎంఈవో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెమోంటోలు, మెడల్స్‌ను ప్రదానం చేసినట్లు ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యరగర్ల హన్మంతరావు, హెచ్ఎం శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. బుధవారం తల్లాడ స్థానిక కేఎస్ఎం కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మహిళా సంఘం తల్లాడ కమిటీ ఆధ్వర్యంలో మన్యం స్వరూప అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై హింస పెరుగుతుందని, రాజ్యాంగం ప్రకారం సగభాగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించాల్సిన ప్రభుత్వాలు కల్పించడం లేదని, గత 10 సంవత్సరాల బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మహిళలపై, విద్యార్థినిలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు రెట్టింపు అయ్యాయని ఆరోపించారు. మహిళలు చైతన్యంతో తిరుగుబాటు చేసి మహిళా చట్టాలను పట్టిష్టపర్చుకుని మహిళా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని అన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, చట్టసభల్లో సమాన హక్కులు పొందే వరకు మహిళలు ముఖ్యంగా విద్యార్థినిలు ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేలం పక్కీరమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు జాజిరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని వినతి



**ప్రజాపక్షం/ తల్లాడ :** హైద్రాబాద్‌లో మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్‌బాబు దురుసుగా ప్రవర్తించి దాడి చేశారని, తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని బుధవారం తల్లాడ జర్నలిస్టులు తహశీల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. బుధవారం తల్లాడలో మీడియా ప్రతినిధులపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలస్తుంభమైన మీడియా రంగంపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. సినీనటుడు మోహన్‌బాబు మీడియా దుసురుగా ప్రవర్తించి దాడి చేయటం బాధాకరమన్నారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి. ముస్తాఫా, దాసరి శ్రీనివాసరావు, చలపతి గౌడ్, గొడ్ల బాబురావు, పున్నం శ్రీనివాసరావు, వేమా విజయ్, షేక్ మోహరాజ్, నారపోగు ప్రసాద్, ఇజ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి తుమ్మల ఖమ్మంజిల్లాలో పర్యటన



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు గురు వారం ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం తొమ్మి ది గంటలకు ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 10 గంట లకు ఖమ్మం నగర పాలక సంస్థలో నిర్వహించే సమీక్షా సమా వేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఖమ్మం గాంధీచౌక్, నర్తకి థియే టర్ రోడ్డు లో 32, 36 డివిజన్లకు సంబంధించి సిసి రోడ్లు, సిసి డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెంలో రైల్వే మూడవ లైన్ ఏర్పాటులో భూ ములు కోల్పోయిన వారికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయను న్నారు. ఈనెల 13న ఉదయం 10 గంటలకు దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని, పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారు. 14న ఉదయం 10 గంటలకు అశ్వారావుపేటలో వ్యవసాయ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారు.

## అయ్యప్పస్వామి పడిపూజ



ప్రజాపక్షం/పాల్వంచ: పాత పాల్వంచలోని భక్తంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి దేవాలయంలో పూజారి బృందావనం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వాములు భక్తిగీతాలు ఆలపించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. అయ్యప్పస్వామి పడిపూజలో ఆయన పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్య క్రమంలో గురుస్వాములు బందెల శ్రీనివాస్ స్వామి, మల్లెల నాగేందర్ స్వామి, పుప్పాల వెంకటేశ్వర్లు స్వామి, ముదిగొండ వెంకన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/పాల్వంచ: ఈనెల 19,20,21న జరిగే రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలను విజయ వంతం చేయాలని మల్టీ జోనల్ అధికారి కే అలివేలు, జోనల్ అధికారి కే స్వరూప రాణిలు అన్నారు. బుధవారం సాంఘిక సంక్షేమ గురు కుల బాలుర కాలేజీలో రాష్ట్ర స్థాయి క్రీడలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తోందని, ఈ పోటీల్లో 1400 మంది పాల్గొననున్నారని తెలి పారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క్ హాజరై, క్రీడలను ప్రారంభిస్తారని తెలిపారు. క్రీడల నిర్వహణకు కమిటీలు వేశామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కల గకుండా కమిటీలు బాధ్యత వహిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానాచార్యులు పివి ఎన్ పాపారావు, శ్రీలత, విజయదుర్గ, పద్మావతి, కే వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, స్వరూ పరాణి, మిథిల, సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచాలి

ప్రజాపక్షం/భద్రాచలం : ఉచిత బస్సు కారణంగా ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగ పెరిగిందని, అందుకు అనుగుంగా బస్సు సర్వీసులను పెంచాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా నాయకురాలు కెచ్చల కల్పన మాట్లాడుతూ రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపో వడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బస్సులో పాసింజర్లు అధికంగా ఉన్నా రనే కారణంగా రిక్వెస్ట్ స్టాపుల వద్ద బస్సులు ఆపకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కాలం చెల్లిన బస్సులను తీసివేసి వాటి స్థానంలో కొత్తబస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ, మహేశ్వరి, షకీర, కుమారి, కృష్ణవేణి, శారద, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సెయింట్ పాల్స్ 33 వార్షికోత్సవ ఆటలు



ప్రజాపక్షం/భద్రాచలం : పట్టణంలోని సెయింట్ పాల్స్ పాఠశాల 33వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆట పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ ఏరి యా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ గత 33 సం. లుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను మేధావులుగా సెయింట్ పాల్స్ విద్యాసంస్థ తీర్చిదిద్దిందని చెప్పారు. చక్కటి విద్యతో పాటు విద్యార్థుల మానసకాభివృద్ధి, శారీరక ధారుడ్యానికి సంబంధించి పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం కరస్పాండెంట్ అబ్రహం, ప్రధానోపాధ్యాయురాలు రాధామంజరి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిందడానికి చక్కటి చదువులతో పాటు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ ఆటల్లో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేశారు.

## కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు న్యాయం

**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కింది**
**-సిపిఎం వైరా డివిజన్ మహాసభలో**
**సిపిఎంరాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**







ప్రజాపక్షం/కొణిజర్ల : కమ్యూనిస్టుపార్టీలు ఓట్లు సీట్లు కోసం కాకుండా నిత్యం పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని కమ్యూనిస్టు పార్టీలు బలపడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిపిఎం వైరా డివిజన్ 3వ మహాసభ మండల పరిధిలోని సింగరాయపాలెంలో అమర జీవి సీతారామ్ ఏచూరి నగర్ సురభి వెంకటేశ్వరరావు ప్రాంగణంలో తాళ్లపల్లి కృష్ణ , కొండెబోయిన నాగేశ్వరరావు , దుగ్గి కృష్ణ , మచ్చా మణిల అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ మహాసభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే మహిళలకు రూ 2500 ఇస్తామని , కూలీలకు సంవత్సరానికి రూ 12 వేలు , కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇస్తామన్నారు, రైతులకు పెట్టుబడి సాయం రూ 10 వేలనుంచి రూ 15 వేలకు పెంచుతామని అన్నారు. కాని ఏఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రపంచంలో సామ్రాజ్యవాదాన్ని , మతోన్మా దాన్ని , మోడి నియంత్రత్వాన్ని నియంత్రించేందుకు గాను దేశంలోని 28 పార్టీలు ఐక్యతతో ఏర్పడ్డాయని వీటిని ముందుకు నడిపించేందుకు సమస్యలు వస్తే సర్దుబాటు చేయగలిగేందుకుగాను ఎర్రజెండాల పార్టీ లోని సీతారామ్‌ను ఎంచుకున్నారని దీంతో కమ్యూనిస్టుల గొప్పదన మేంటో తెలిసిందని అన్నారు. కమ్యూనిస్టులు బలహీనపడింది వాస్తవ మేనని కమ్యూనిస్టు సిద్ధాంతం బలంగా ఉందని కమ్యూనిస్టుల అవ సరం ఈ దేశానికి చాలా ఎక్కువగా ఉందని అన్నారు. కమ్యూనిస్టులు బలహీనపడ్డారని ఇంకా కమ్యూనిస్టులకు భవిష్యత్ ఉందా అని అక్కడ క్కడ చర్చిస్తుంటారని ఆ చర్చ ఎక్కడొచ్చినా సరే కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ ఉందా అని కమ్యూనిస్టు సిద్ధాంతంలేకుండా జనాన్ని నడిపించగలిగే శక్తి ఎవరికి లేదనే చర్చజరపాలని అన్నారు. సీతారామ్ ఏచూరి చనిపోయినప్పుడు ఇతరపార్టీల్లోని సమస్త నాయ కులు వచ్చి శ్రద్ధాంజలి ఘటించి ఆయనను పొగుడుతు మాట్లాడారని బహుశా దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అని అదీ కమ్యూనిస్టు గొప్ప తనం అని అన్నారు. లగచర్లలో 3వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన ఫార్మాసిటి ప్రాజెక్టును వెనక్కి తిప్పికొట్టిన ఘనత ఎర్రజెండాలకే దక్కిం దని అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే పోరా టాలకు సిద్ధమని హెచ్చరించారు. ఈమహాసభలో తొలుత సిపిఎం జెండాని సిపిఎం సీనియర్ నాయకులు సంక్రాంతి మధుసూధన్ ఎగువే శారు. ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు , యర్రా శ్రీకాంత్ , పి సోమయ్య, మాచర్ల భారతి , జిల్లా కార్యదర్శి నున్నా నాగే శ్వరరావు , బుగ్గవీటి సరళ , బొంతు రాంబాబు , భూక్యా వీరభద్రం , బండి రమేష్ , ఎం గోపాల్‌రావు , వై విక్రమ్ , కళ్యాణం వెంకటేశ్వర రావు , యార్రా శ్రీనివాస్ , దొంగల తిరుపతిరావు , మేరుగు సత్యనారా యణ, వల్లమూడి ఉమారాణి , బంతు సమత , మండల కార్యదర్శి చెరు కుమల్లి కుటుంబరావు , దొడ్డపునేని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలి

**-ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జెడ్‌పి ఈసీవో**







ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు మండలంను జెడ్‌పి సీఈవో బి నాగలక్ష్మి బుధవారం సందర్శించారు. ముందుగా మండల కార్యాల యంలో సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు, ఐకే సిబ్బంది ఇంది రమ్మ ఇల్లు మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తుదారుల స్థానిక నివాసా లను పరిశీలించి, వివరాలను యాప్ నందు నమోదు చేయుటకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ లలో ఇందిరమ్మ సర్వే ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో జరిగే ఇంది రమ్మ ఇల్లు సర్వేను ఆమె ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా వివరాలను దరఖాస్తుదారులను అడిగి నమోదు చేయా లని సూచించారు. దరఖాస్తులో వివరాలను అన్ని పూర్తిగా నమోదు చేసిన తర్వాత ఒకటికి రెండు సార్లు సరి చూసుకొని సబ్మిట్ చేయాలని కార్యదర్శులకు సూచించారు. అనంతరం గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించి, లక్ష్యం మేరకు మొక్కలను పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనాలు నాటి దగ్గర నుండి రోజు ఉదయం సాయంత్రం వాటరింగ్ చేయాలని సిబ్బందికి సూచిం చారు. తరువాత పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్ల లతో ఇంగ్లీష్ రైమ్స్ చెప్పించారు. పిల్లలకు ఆహార పదార్థాలు వండిపెట్టే టప్పుడు జాగ్రత్తలను పాటిస్తూ పరిశుభ్రత ఉండేలా చూడాలని అంగ న్వాడీ టీచర్, సిబ్బందిని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్ శర్మ, ఏపీవో విజయలక్ష్మి , ఈసీ వెంకట్, గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలయ్య, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

**- జర్నలిస్టు జేఏసి ఆధ్వర్యంలో ర్యాలీ**
**- ఆర్‌డిఓకు వినతి పత్రం**





ప్రజాపక్షం/భద్రాచలం : సినీ నటుడు మోహన్ బాబు హైదరాబాద్‌లో జర్నలిస్టుపై దాడిచేయడం హేయమైన చర్యని జర్నలిస్టు జేఏసి నాయ కులు అన్నారు. ఈ మేరకు బుధవారం జేఏసి ఆధ్వర్యంలో పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయానికి చేరుకుని ఆర్‌డిఓ దామోదరావుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ మోహన్ బాబు కుటుం బంలో జరుగుతున్న వివాదం రచ్చకెక్కడంతో రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారిందని, దానిని కవర్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా ఓ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిపై మోహన్ బాబు దురుసుగా ప్రవర్తించి లోగోతో కొట్టడం సరైంది కాదన్నారు. చట్టాన్ని చేతుల్లోనికి తీసుకుని ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం పాలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. ఇంటిగుట్టు వీధి పాలుకాకుండానే చూసుకోవాలని, తీరా వ్యవహారం బట్టలైన తర్వాత మిడియాలో వస్తుం దని, జరుగుతున్న గందరగోళ పరిస్థితిని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధిపై దాడి చేయడం ఎంతవరుక సరైందో చూసుకోవాల న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంపై జోక్యం చేసుకుని ఇంలాటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే హైదరాబాద్ వెళ్లి జర్నలిస్టుల ఐఖ్యవేదిక ద్వారా మోహన్ బాబు ఇంటిని ముట్టడిస్తామని చెప్పారు. అనంతరం ఆర్‌డిఓ దామోదర్రావు మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసు కెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బివి రమణా రెడ్డి, ఎం.ఆనంద్ కుమార్. అనీల్‌రెడ్డి, పి.సత్యానంద్, కె.నాగరాజు, టి.నాగేశ్వరరావు,పి.రాజు,కె శర్మ,కె. సత్యం,రవి,గిరి,బాబు,లక్ష్మణ్, రంజిత్, కిరణ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపన కోసం ఎర్రజెండా పోరాటం

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**



ప్రజాపక్షం/మణుగూరుః సమ సమాజ స్థాపనకు సిపిఐ నిరంతరం పనిచేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా వాడవాడల పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపులో భాగంగా గాంధీనగర్ గ్రామంలో కారం వెంకటేశ్వర్లు అధ్య క్షత వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా బి.అయోధ్య హాజరై మాట్లాడుతూ పార్టీ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని , సిపిఐ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. గాంధీ నగర్ గ్రామంలో పూర్తిగా గిరిజనులు ఎక్కువగా వున్న మున్సిపాలిటీ కావడం వలన వందరోజుల పని లేక మహిళలు, గ్రామ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటూ జీవనం సాగి స్తున్నారన్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని, సైడ్ కాలలు తీయడం లేదని, రోడ్ల వెంట చెత్తాచెదారం పేరుకుపోయిందని, బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి లేదని, వీధి దీపాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని కొన్ని గ్రామాలను పంచాయతీగా చేయాలని మేము కూడా కోరుతున్నామన్నారు. మున్సిపాలిటీ ప్రజల బాధలను పట్టించు కునే పరిస్థితి లేదని, కేవలం బండారి గూడెంసెంటర్ వరకే పరిమితం అవుతున్నారని వారు అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నిరంతరం పని చేస్తుందని దీనిని కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో పరిస్థితి అధ్వానంగా ఉందని, సంబంధిత మునిసిపల్ శాఖ కనీసం కాలువలు శుభ్రం చేసే పరిస్థితి లేదని, సైడ్ కాలవలు కడితే నీరు ఆగ కుండా వెళ్ళిపోతుందన్నారు. మున్సిపాలిటీ అక్కడక్కడ పోయినటు వంటి వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కు మారి, సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు తోట రమేష్, జక్కుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్‌బుక్స్‌ను ప్రవేశపెట్టాం

**-ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్**



ప్రజాపక్షం/బూర్గంపాడు: గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశా లలు, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థు లకు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు లేకపోవడం వలన వెనుక బడిపోవడం గమనించానని వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీ పకం వర్క్ బుక్స్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం రాత్రి బూర్గంపాడులోని వేపలగడ్డ జిపిఎస్ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్‌కు సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్‌బుక్‌లోని అంశాలను అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందు న గణితంలో ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు వాటికి సంబంధించిన కృత్యాలు, చిత్రా లతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందిం చిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. క్రమం తప్పకుండా ప్రతి రోజు ఉదయం సాయంత్రం తప్పని సరిగా దీనిలోని పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి మరల పిల్లల చేత తోటి పిల్ల లకు బోర్డుపై రాయించి చూపెట్టాలని అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశా లలో చదువుతున్న పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్స్‌లోని ప్రతి చతు ర్వేద ప్రక్రియలు అర్థం చేసుకున్నట్లు గ్రహించానని అందుకు సంబం ధిత ఉపాధ్యాయులకు అభినందిస్తున్నానని తెలిపారు. మిగతా జిపిఎస్ పాఠశాలల్లో కూడా ఇదే విధంగా విద్యార్థులు చట్ల శ్రద్ధ చూపెట్టి బోధిస్తే తప్పని సరిగా ప్రైవేట్ ఇంగ్లీష్ కాన్వెంట్ స్కూలులకు ధీటుగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో జిపిఎస్ పాఠశాలలో గిరిజన విద్య మెరు గుపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భద్రు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ చేసిన ఆరోపణలు అర్ధరహితం

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి**



ప్రజాపక్షం/బూర్గంపాడు: కాంగ్రెస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డిపై ఒక మీడియా ఛానల్ ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ చేసినటు వంటి అసత్య ప్రసారాలు అర్ధరహితమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మహమ్మద్ ఖాన్ లు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవ హేళన చేసి ఇచ్చిన మాట తప్పుకుంటూ కుటుంబ పాలన కొనసాగిం చిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓటమిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభు త్వంపై నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆరు గ్యారెం టీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలపై దృష్టి సారించి అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే చూస్తూ ఓర్వలేక మాజీ మంత్రి కేటీ ఆర్ ఆయన మిత్రబృందం కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయ త్నాలు చేస్తూ ఉన్నారని, అలాంటి ప్రయత్నాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంను పరిపాలన అందిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం బోనస్‌తో కొనుగోలు చేసిన వెంటనే తమ తమ ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని గుర్తు చేశారు. సన్నా చిన్న కారు రైతులు, కౌలు రైతులు ధాన్యానికి బోనస్ రావడంతో వారి కుటుంబాలు ఆనందంలో మునిగిపోయారని, పలువురు రైతులు రాష్ట్ర ముఖ్యమం త్రికి పాలాభిషేకాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కణితి కృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ లాలయ్య, కార్యదర్శులు కాటం వెంకటరామిరెడ్డి, కారం శ్రావణ్, ట్రెజరరీ దేవి రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, రిక్షా కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆటో, రిక్షా కార్మికులకు ఈనెల 12న గురువారం, 13న శుక్రవారం రెండు రోజులు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతిబాయి బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఖమ్మం నగరంలోని మూడు ప్రాంతాలు భక్తరామదాసు కళా క్షేత్రం, నయాబజార్ హైస్కూల్ గ్రౌండ్, ఆర్టీవో కార్యాలయం గట్టయ్య సెంటర్ నందు రెండు రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. భక్తరామదాసు కళాక్షేత్రం నందు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తా రని ఆమె తెలిపారు. జిల్లాలోని ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికులు, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరంలో పాల్గొని ఆరోగ్య స్థితి గతులు తెలు సుకుని తగిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని డిఎంఅండ్‌హె చ్‌వో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఇట్టి వైద్య శిబిరాన్ని ఆటో, రిక్షా కార్మికులు సద్వి నియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## ఘనంగా ముగిసిన బూర్గంపాడు మండల స్థాయి సిఎం కప్ క్రీడలు





ప్రజాపక్షం/బూర్గంపాడు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల బూర్గం పాడు నందు ఈనెల 10వ తేదీ నుండి జరుగుతున్న సీఎం కప్ క్రీడ లు బుధవారం ముగిశాయి. ముగిం పు కార్యక్రమంలో విజేతలకు బూ ర్గంపాడు తహసీల్దార్ ముజాహిద్, మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జమలారెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, మండల విద్యశా ధికారి ఎదు సింహారాజు, అదనపు ఎస్‌ఐ నాగభిక్షం చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. విజేతల వివరాలను ఇలా ఉన్నాయి. ఖోఖో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి కృష్ణసాగర్ పంచాయితీ గెలుచుకోగా, ద్వితీయ బహుమతి నకిరిపేట పంచాయితీ కైవసం చేసుకుంది. వాలీబాల్ బాలుర విభాగంలో కృష్ణసాగర్ ప్రథమ బహుమతి గెలుచుకోగా, ద్వితీయ బహుమతి సోంపల్లి పంచాయితీ గెలుచుకుంది. కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి బూర్గంపాడు పంచాయితీ గెలుచుకోగా, ద్వితీయ బహుమతి అంజనాపురం పంచాయితీ గెలిచింది. బహుమతి ప్రధాన కార్యక్రమంలో అధికారులు మాట్లాడిన మాట లు క్రీడాకారులు జాతీయ స్థాయిలో బహుమతులను గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బర్ల ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్, యనమదల వేణుగోపాల్, జనార్ధన్, పూర్ణచందర్‌రావు, హరికృష్ణ, కృష్ణ, రాము, తులసి రాములతో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలు భేష్



ప్రజాపక్షం/పాల్వంచ టౌన్: పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో పోలిస్తే వైద్య సేవలు మరింత మెరుగయ్యాయని ఇందుకు జాతీయ స్థాయి ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికేషన్ రావడమే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆసుపత్రిలో సేవలు మెరుగు పడటానికి కృషి చేసిన డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్, వైద్య సిబ్బందిని ఆయన అభినం దించారు. గత నెలలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగి 100 వరకు చేరుకోవడం, ఖరీ దైన సంక్లిష్టమైన మోకాళ్ల కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించడం, రొమ్ము క్యాన్సర్‌తో బాధ పడుతున్న 60ఏళ్ల మహిళలకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందు విశేష కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ శైలేష్ కుమార్‌లను ప్రత్యేకంగా అభినందిం చారు. ఇప్పటికే రూ 78లక్షలు ఎమ్మెల్యే డిఎంఎఫ్టీ ఫండ్‌తో ఆసుపత్రికి కావలసిన సామా గ్రిని కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా, ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్, ఓపెన్ జిమ్ త్వరలో ఏర్పాటు కానున్నాయి. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రవి బాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్‌ఎంవో సోమరాజు దొర, నర్సింగ్ సూప రిండెంట్ లక్ష్మి , ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లు ప్రతిపక్షాల ఉచ్చులో పడవద్దు

ప్రజాపక్షం/అశ్వాపురం: గత పదేళ్ల పాలనలో ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎన్ని సార్లు నిరసనలు, ధర్నాలు చేసిన పట్టించుకోని వాళ్లు ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నరసింహా రావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని చాటేలా విజయోత్సవాలు జరుగుతుంటే తట్టుకోలేని ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆశా వర్కర్లను రెచ్చ గొట్టారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యలు దామోదర రాజనర్సింహా నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆశ వర్కర్ల స్వేచ్ఛను గౌరవిస్తుందని ఆశా వర్కర్లు సమయమనంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## శభాష్ పోలీస్



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండల పరిధిలో గల మొండికుంట గ్రామా నికి చెందిన ప్రసాద్, కావ్య, శ్రావ్యలు బుధ వారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందిన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలోఎస్ఐ తిరుపతిరావు తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి రాత్రంతా వెతుకులాట కొనసాగించి ఉదయం చిన్నారుల ఆచూకీ కనుగొని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు. చిన్నారుల మిస్టరీ విడటంతో గ్రామస్తులు పోలీస్ శాఖ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యాశాఖలో నిరవధిక సమ్మెతో నిలిచిన సేవలు




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని మండల వనరుల కేంద్రంలో సర్వశిక్ష అభియాన్ సిబ్బంది సమ్మెతో విద్యార్థుల సమాచారం, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన సమాచారం, పాఠశాల సముదాయముల సమావేశాలు మధ్యాహ్న భోజనం బియ్యం సరఫరా తదితర ఆన్లైన్ సమాచారము పూర్తిగా నిలిచిపోవడంతో విద్యాశాఖలో ఆన్లైన్

**ఇబ్బందుల్లో విద్యాశాఖ**

సమాచారం నిలిచిపోయింది. దీనివలన విద్యాశాఖ ఇబ్బందుల్లో పడింది. మండల పరిధిలోని 60 పాఠశాలల 3,080 మంది విద్యార్థుల సమాచారం పూర్తిగా నిలిచిపోవడం వలన ఇబ్బందుల్లో పడిపోవడం వలన సందిగ్ధంలో ఉన్నారు. బుధవారం సివిల్ సప్లై గోడౌన్ నుండి బియ్యంను ప్రైవేట్ వ్యక్తుల ద్వారా అందించినట్లు సమాచారం. పలు అవసరాల కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు సమాచారం చెప్పేవారు లేక వెను తిరిగి వెళ్తున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కూడా నిరవధిక సమ్మె వీడేది లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. ఉపాధ్యాయుల్లో విద్యార్థుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచనలో పడ్డారు. వారి సమస్యలు పరిష్కరించాలని పలు రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు వారు ప్రభుత్వాన్ని కోరుతూ సంఘీభావం తెలుపుతున్నారు.

# భూతనాథుడుకి అష్టాదశ ద్రవ్యాలతో అభిషేకం

**శివాలయం పీఠం యాకయ్య గురుస్వామి**

**ప్రజా పక్షం/మణుగూరు రూరల్:** శివలింగాపురం పరిధిలో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీ నీలా సుందరి దేవి సతీసమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల శివాలయం పీఠంలో అర్చకులు అద్వైత్ శర్మ గురుస్వామి, గురుస్వాములు యాకయ్య, విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ ధర్మశాస్త్రా, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన భూతనాథుడుకి అష్టాదశ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా నిత్య పూజలో భాగంగా గణపతి, షణ్ముఖ, నెయ్యాభిషేక ప్రియుడికి అష్టోత్తర నామాలతో గురుస్వామి విద్యాసాగర్ రెడ్డి, గురుస్వామి ప్రశాంత్ తో పూజలు చేయించారు. అనంతరం మాలధరించిన స్వాముల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు అద్వైత్ శర్మ స్వామి గౌరమ్మకు, వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన బుధవారం పర్వదినం పురస్కరించుకుని అయ్యప్ప స్వామిని గంగజలంతో శుద్ధి చేసి వివిధ రకాల పండ్ల రసాలు, అష్టమూలికల తైలం, పన్నీరు, పంచామృతాలతో వేదమంత్రాల నడుమ అభిషేకం నిర్వహించారు. అనంతరం గంగా జలం, పసుపు, కుంకుమ, గంధం, విభూధితో శుద్ధి చేసిన జలంను పీడిత దోషాలు తొలగించి, అష్ట ఐశ్వర్యాలు కలిగించి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మాలధరించిన అయ్యప్ప



స్వాములపై చల్లి, తీర్థ ప్రసాదాలు అందించారు. అలంకార ప్రియుడికి పుష్పాలతో అలంకరణ చేసి ఆభరణాలను ధరించి యాకయ్య గురుస్వామి తయారు చేయించిన మంత్రదండం సమర్పించిన అనంతరం హరిహారసుతుడు మాలాధారులకు కన్నులపండుగగా కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం పీఠం గురుస్వాములు మోర్ శ్రీను, సదానందం, నాగేశ్వరరావు, వీరన్న, బాలు, మధు, పట్టాభి, పెరు స్వాములు కర్పూరం వెంకన్న, వెంకన్న, గథ స్వాములు కనుకు రమేష్, నరేంద్ర రెడ్డి, అతిరామ్, గంట స్వాములు రాజేంద్రప్రసాద్, పుల్లయ్య, సంతోష్, కత్తి స్వాములు సాయి, చరణ్, వంశీ, సందీప్, వరుణ్, వీరబాబు, సంతోష్, శివ, వికాస్, ఆదినారాయణ, కన్నె స్వాములు, మహిధర్, సోమేశ్, రామకృష్ణ, సాయి, రాము, చల్లా వెంకన్న, పవన్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని పొదుపుగా వాడుకోవాలి

**ప్రజాపక్షం/కల్లూరు:** సాగర్ నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటిపారుదల శాఖ కల్లూరు సర్కిల్ అధికారి జి.వాసంతి అధికారులకు ఆదేశించారు. కల్లూరులోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ కల్లూరు సర్కిల్ పరిధిలోని 10 మండలాల్లో ఉన్న అధికారులు రైతులకు అందుబాటులో ఉండి నీరు వృధా కాకుండా రైతులకు అందించు పొదుపుగా వాడేందుకు కృషి చేయాలని ఆమె అధికారులను కోరారు. నీటిని వృధా చేయవద్దని పొదుపుగా వాడుకోవాలని, సిబ్బంది ఎప్పటికప్పుడే అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, చివరి ప్రతి ఒక ఎకరాకు నీరు అందించేందుకు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. సత్తుపల్లి, కల్లూరు, మధిర, డివిజనల్ కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు,



సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్లు, మేజర్, మైనర్ ల ఐడిసి ఎత్తిపోతలకు సంబంధించిన అధికారులు నరసింహారావు, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, రత్నాకర్, మరియన్న, రామారావు, రాంప్రసాద్, రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు




**ప్రజాపక్షం/తిరుమలయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం శరవేగంగా సన్నాహాలు నిర్వహిస్తుంది ఇటీవల జరిగిన ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే పూర్తికాగా పూర్తయిన సర్వే డేటాను అధికారులు వేగవంతంగా ఆన్లైన్లో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేశారు. బీసీ జనగణ ప్రక్రియ తోనే ఎన్నికల కమిషన్ డిసెంబర్ చివరి వారంలో జనవరి మొదటి వారంలో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో శివారు గ్రామాలతో కలిపి 356 పోలింగ్ బూత్ లను గుర్తిం

**-12న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం**
**-356 పోలింగ్ బూత్ లను గుర్తించిన అధికారులు**
**-ప్రతి వార్డుకి ఒక పోలింగ్ బూత్**

చిన అధికారులు ప్రతి వార్డుకి ఒక పోలింగ్ బూత్ లను ఉండేటట్లు అధికారులు పరిశీలించి ఎన్నికల కమిషన్ కు.నివేదిక సమర్పించారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేటట్లు అధికారులు పకడ్బందీగా తిరుమలాయపాలెం మండల గ్రామాలలో ఉన్న స్థితిగతులను ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఈనెల 12న మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శుల తో సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటన విడుదల చేయగా పంచాయతీ ఎన్నికల కోలాహలం గ్రామాల్లో మొదలైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేటట్లు తగు సూచనలు మండల అధికారులకు ఎన్నికల కమిషన్ దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం గ్రామపంచాయతీలో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రామ పంచాయతీల పాలకవర్గం ఏర్పడితే తప్ప గ్రామాల అభివృద్ధి చెందవని రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు.

# అశ్వాపురం మండలంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న పాయం

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలపై సవతి తల్లి ప్రేమ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చూపిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పినపాక నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో ముందు ఉండాలని గత ముఖ్యమంత్రి కేసీఆర్, సంబంధిత మంత్రుల దగ్గర మాట్లాడి పినపాక నియోజకవర్గానికి కొన్ని వందల కోట్లు నిధులు మంజూరు చేయించారని అన్నారు. అందులో భాగంగా నాలుగు గ్రామ పంచాయితీల చిరకాల వాంఛ అయిన ఇసుక వాగు రూ 7కోట్లతో, లోతు వాగు రూ 5కోట్లలతో బ్రిడ్జిలు మంజూరు చేయించారని, అశ్వాపురంలో ప్రదాన రహదారికి డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, డ్రైయిన్‌కు రూ 4కోట్ల, అశ్వాపురం రైల్వే స్టేషన్ రోడ్డుకు రూ 2కోట్ల, ప్రధాన రహదారి నుండి నవోదయ పాఠశాల వరకు బీటీ రోడ్డు రూ 1కోటి50లక్షలు, ప్రతి మారుమూల గ్రామానికి ఒక బీటీ రోడ్డు అనేక సిమెంట్ రోడ్లుకు నిధులు తీసుకురావడం జరిగిందని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఈ పనులు మధ్యలో ఆగిపోవడం, ఆ తరువాత ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గెలవటం జరిగిందనిమండలంలోని ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే ఈ పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# సిఎం కప్ టోర్నమెంట్‌లో మర్కోడు ఆశ్రమ పాఠశాల విజయం

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన సీఎం కప్ టోర్నమెంట్‌లో మండలంలో ఉన్న 12 పంచాయితీల క్రీడాకారులు పాల్గొన్నారు. మర్కోడు పంచాయితీ తరపున ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పోటీలలో పాల్గొనగా ఈ పోటీలలో ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీలలో విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు ఏహెచ్ఎస్ మర్కోడు పాఠశాల హెచ్ఎం ఈసం ముత్తయ్య, గ్రామ పంచాయితీ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# స్నేహపూర్వకంగా ఆటలు ఆడాలి

**ప్రజాపక్షం/కొణిజర్ల :** స్నేహపూర్వకంగా ఆటలు ఆడాలని ఆటలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని కొణిజర్ల ఎంపిడీఓ ఏ రోజారాణి , ఎంఈఓ అబ్రహాం అన్నారు. మండల పరిదిలోని తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలనందు బుధవారం మండలస్థాయి సిఎంకప్ ఆటలపోటీలను వారు ప్రారంబించారు. మండలస్థాయిలో మహిళల కబడ్డీ , ఖో ఖో , వాలీబాల్ ఆటలపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఆటలు మనసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని , శారీరక ధృఢత్వాన్ని కలిగించి అనేక రుగ్మతును రాకుండా చేస్తాయని తెలిపారు. గ్రామపంచాయతీలనుంచి క్రీడాకారులు వచ్చి ఉల్లాసంగా ఆటలపోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పిడీలు షేక్ రంజాన్ , దొండపాటి శ్రీను , నరసింహారావు , నక్క వెంకటేశ్వర్లు , గుమ్మిడెల్లి రాంబాబు , కృష్ణమూర్తి , గిరి , అచ్యుత్‌రావు , జకీర్భాభేగం , ఉపాధ్యాయని , ఉపాధ్యాయులు , వివిధ పంచాయతీలనుంచి వచ్చిన క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# శిక్షణ పూర్తి చేసుకున్న ఎంఎల్‌ఏ డా.మట్టా రాగమయి

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** హైద్రాబాద్‌లోని జూబ్లిహిల్స్‌లో గల మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో తెలంగాణ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులకు రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతులకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ హజరై , శిక్షణను పూర్తి చేసుకున్నారు. మంగళ, బుధ రెండు రోజుల పాటు ఈ ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. శిక్షణ పూర్తయిన అనంతరం ఎంఎల్ఏ డా.మట్టా టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.



# గణిత టాలెంట్ టెస్ట్‌లో జెడ్పీఎస్ఎస్ విద్యార్థికి మొదటి స్థానం

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జిల్లా స్థాయిలో కొత్తగూడెంలో జరిగిన గణిత టాలెంట్ టెస్ట్ లో జెడ్పీఎస్ఎస్ జూలూరుపాడు పాఠశాలకు చెందిన ఎన్. నిశాంత్ జిల్లా స్థాయి నందు మొదటి స్థానం పొంది డిఈఓ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎక్స్‌లెంట్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.



# బావి ఆక్రమణలకు నోటీసులు ఇచ్చారు సరే.. చర్యలు సంగతేంటి..?

**-ఆ బావి మున్సిపాలిటీ బావి అని ప్రజలు బలంగా చెబుతున్నారు**
**-మున్సిపల్ అధికారులు స్వాధీనపరచుకోవడానికి అడ్డేంటి..?**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపాలిటీ బావిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. నోటీసులు ఇచ్చి సరిపెట్టుకున్నారా లేదా విచారణ చేపడుతున్నారా, సోమవరం గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో 11.5.1956లో అప్పటి తొలి సర్పంచ్ సాతులూరు సంపత్‌కుమార్‌కి గ్రామపంచాయతీ అవసరాల కోసం అప్పట్లో అక్కడ 60 కుంటలు భూమిని ఇవ్వడం జరిగిందని కూడా ఇప్పుడు మున్సిపాలిటీలో ఉన్న ప్రజలు కూడా బలంగా చెబుతున్నారు. ఇది ప్రతి రాజకీయ నాయకుడు తెలిసిన సత్యం, ఆ భూమిలో ఉన్న బావి స్వస్థలం ఆక్రమించుకోవడంతో పాటు ఆ స్థలాన్ని రెండు డాక్యుమెంట్లుగా చేయడం జరిగింది. అసలు ఆ భూమి ఏ విధంగా వచ్చింది. ఎక్కడ నుంచి వచ్చింది. ఎవరి ద్వారా వచ్చింది. ఎలా




వచ్చింది అనేది మున్సిపాల్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపడితే బావి ఆక్రమించుకున్న వివరాలు పూర్తిగా బయటకు వస్తాయి. ఇప్పటికే మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున ప్రజలు అది మున్సిపాలిటీకి సంబంధించింది అని ఎలా ఆక్రమించుకుంటారని బహిరంగంగానే చెబుతున్నారు. మరి మున్సిపాల్ అధికారులకు ఎందుకు నిర్లక్ష్యంతో నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకుంటున్నారు. నోటీసులు ఇస్తే సమస్యలు పరిష్కారం అవుతాయా, చర్యలు చేపట్టి వాస్తవాలను బయటకు తీస్తే తెలుస్తుంది. ఇప్పటికైనా మున్సిపాల్ అధికారులు ఆక్రమించుకున్న ప్రభుత్వ బావిపై చర్యలు చేపట్టి ఆ బావిని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వాడుకునేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సినీనటుడు మోహన్‌బాబుపై వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు

**తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన**

**ప్రజాపక్షం/వైరా:** హైదరాబాద్‌లో సినీనటుడు మోహన్‌బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ బుధశారం వైరాలో పలువురు జర్నలిస్టులు వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు. అనంతరం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వైరా పోలీస్‌స్టేషన్‌లో మీడియాపై దాడి చేసిన మోహన్‌బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. మోహన్‌బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాజర్నలిస్టులు ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, పులి కృష్ణార్జున్‌రావు, సూతకాని ప్రేమ్



చంద్, దాసరి శ్రీనివాసరావు, గొల్లమండల విజయ్, సూతకాని శ్రీకాంత్, షేక్ అతావుల్లా, మహేష్, ప్రశాంత్, షేక్ రఫీ, సత్తెనపల్లి నరసింహ, ఆత్మకూరు శేషగిరి, చారి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇళ్ళ స్థలాలను వెంటనే ఇవ్వాలని ఇళ్లు కట్టుకోవడానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని, అలాగే ఉద్యమకారులకు రూ.25వేలు పెన్షన్ ప్రకటించాలని, వారికి హెల్త్‌కార్డులు ఉచిత బస్సు ట్రైన్ పాస్‌లు కూడా మంజూరు చేయాలని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎంవి.కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య తెలిపారు. వైరా గాంధీచౌక్‌లో మాదినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యమకారులు పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, వారు వివరించారు. అనంతరం వైరా నియోజకవర్గ టియుఎఫ్ ఇంచార్జిగా మాదినేని సత్యనారాయణను నియమించారు. అనంతరం మండల, పట్టణ కమిటీలను ప్రకటించారు. వైరా మండల అధ్యక్షులుగా దొంతా నర్సింహారావు, కార్యదర్శిగా చింతపల్లి జయరాజు, భూక్యా వెంకన్న, వైరా పట్టణ అధ్యక్షులుగా కన్నెగంటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పాశం శ్యామ్‌కుమార్ నియమించారు. ఈకార్యక్రమంలో ఖాసిం, మాదినేని వెంకటేశ్వరరావు, బచ్చు రమణ, కన్నెగంటి బిక్షం, కీర్తి ధర్మారావు, జడల వెంకటేశ్వర్లు, మోదుగు ఆశీర్వాదం, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికైన బిఆర్ పురం విద్యార్థులు



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఈ నెల ఖమ్మంలో ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్‌లో జరిగిన సైన్స్ ఫేర్‌కు మండల పరిధిలోని బురదరాఘవాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఏడు బహుమతులను సాధించారు. నమూనాలు 15 రాష్ట్రస్థాయికి ఎంపిక వాటిలో ఆరు నమూనాలు బురదరాఘవాపురం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. సీనియర్ విభాగంలో ఆహారం, ఆరోగ్య పరిశుభ్రత అను విభాగంలో ప్రణయ్ ప్రదర్శించిన మల్టీపర్పస్ వాకరకు ప్రథమ బహుమతిని సాధించారు. సహజ వ్యవసాయం అను విభాగంలో విశాల్ ప్రదర్శించిన ట్రాప్‌ఫీల్డ్ ఇన్‌సెక్ట్‌స్ ప్రొటెక్ట్ క్రాఫ్ అండ్ బిహెల్దీకు ప్రథమ బహుమతి సాధించారు. గణిత నమూనాలు, గణన ఆలోచన అను విభాగంలో కె.మహిమ ప్రదర్శించిన విజువలైజింగ్ మ్యాథ్స్ మోడల్స్ అండ్ అప్లికేషన్స్‌కు ప్రథమ బహుమతి సాధించారు. వ్యర్థాల నిర్వహణ అను విభాగంలో బి.నవదీప్ ప్రదర్శించిన పవర్ జనరేషన్ త్రూసీవేజ్ వాటర్ ఇన్ అరర్బన్ ఏరియాస్‌కు ప్రథమ బహుమతి సాధించారు. వనరుల నిర్వహణ అను విభాగంలో షేక్ సాహిద్ పాషా ప్రదర్శించిన అల్టర్‌నెట్ ఎనర్జీ రిసోర్స్ ప్రథమ బహుమతిని సాధించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో షేక్ జాహిద్ ప్రదర్శించిన విపత్తులను ముందుగా తెలుసుకుందాం. సురక్షితంగా ఉందాం. ద్వితీయ బహుమతి లభించింది. టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో సాగి సుజాత ఎస్‌ఏ సిబిఐఓ ఎస్‌సికు ప్రదర్శించిన టిఎల్‌ఎం ఇన్‌సైన్స్‌కు ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి లభించిన ఆరరు ఎగ్జిబిట్‌లు రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికయ్యారు. విద్యార్థులకు గైడ్ టీచర్‌గా సాగి సుజాత జీవశాస్త్ర ఉపాధ్యాయులు వ్యవహరించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ సాగి సుజాతను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఎస్ఐ మహమ్మద్ రఫీ, ఎంపిడివో రమేష్, ఎస్‌ఎంసి పాఠశాల చైర్మన్ హేమలత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## మీడియాపై దాడి సిగ్గు చేటు



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** మీడియాపై సినీ నటుడు మోహన్‌బాబు దాడి చేయటాన్ని స్థానిక జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టుల సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు మాట్లాడారు....మీడియా పై దాడి చేయటం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. వెంటనే మోహన్‌బాబు పై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లేల ఉపేందర్, గొలుసు ఆంజనేయులు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, రాంబాబు,మల్లెబోయిన ఉపేందర్, తుమ్మా ఉపేందర్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలు విజయవంతం చేయండి




**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** ఈ నెల 14,15 సత్తుపల్లి లో జరిగే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి తొర్తి గురవయ్య కోరారు. మండలం లోని రాజేశ్వరపురం లో బుధవారం జిల్లా మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పీఎస్, యూపీఎస్ ఉపాధ్యాయలకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 317 జీవో వలన ఉత్పన్నమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సత్తుపల్లి లో జరిగే జిల్లా మహాసభ లను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విజయ్‌కుమార్, జ్యోతి, రామారావు, నాగేశ్వరరావు, శివరామకృష్ణ, అదిత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దంపతుల హత్య కేసులో పోలీసుల అదుపులో నిందితులు...?

**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి లో ఈనెల గత నెల 27 న జరిగిన దంపతుల హత్య కేసు కు సంబంధించిన నిందుతులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తుంది. హత్య జరిగిన ప్రదేశం లో లభించిన ఆధారాలు, కాల్‌డేటా, సీసీ పుటేజీ ఇతర ఆధారాలతో పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. హత్య అనంతరం ఇతర ప్రాంతాలకు పారిపోయిన నిందుతులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నేడు లేదా రేపు మీడియా ఎదుట అరెస్ట్ చూపే అవకాశం ఉందని సమాచారం.

## నేడు, రేపు వైరాలో సిఎం టోర్నమెంట్

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో నేడు, రేపు సిఎం కప్ క్రీడలు పోటీలు నిర్వహించడం జరుగుతుందని వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు తెలిపారు. నేడు బాలికలకు గురుకుల పాఠశాలలో సిఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని,ఈ క్రీడల్లో పాల్గొని క్రీడా నైపుణ్యతను ప్రదర్శించాలని విజయం సాధించిన వారికి బహుమంతులు అందజేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ క్రీడలను నిర్వహణ కొనసాగుతుందని కమీషనర్ చింతా వేణు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య సూచించారు. మండలంలోని మంగాపురంతండా, రాయగూడెం,కట్టుకాచారం తదితర గ్రామాలలో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి పర్యటించారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతుల వద్ద కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి కొయ్యలను కాల్చుతున్న రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. అనంతరం పలు ఎరువులు దుకాణాలను తనీఖీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడారు. .రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని బోనస్ ను పొందాలని సూచించారు. రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని సూచించారు. వాటి వలన జరిగే అనర్థాలను వివరించారు. రైతులు కోనుగోలు చేసే ప్రతీ వస్తువు కు రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలోని రైతులకు అన్ని ఎరువులు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈఓ లు అవినాష్, దుర్గాభవాని, ఈశ్వరీ,చెరువుమాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే వాహనం అజాగ్రత్త



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గ్రీన్ ఫీల్డ్ హైవే వాహనం అజాగ్రత్తతో కల్లూరు టూ మధిర రహదారిలో విద్యుత్ స్థంభాన్ని అజాగ్రత్తగా, అతివేగంగా ఢీకొట్టడంతో నాలుగు స్థంభాలు నేలవాలాయి. దీంతో అధ్యక్ష శాఖకు రూ. 50,000 ఆస్తి నష్టమైనట్లు అంచనా వేశారు. అప్రమత్తమైన స్థానికులు విద్యుత్ శాఖ అధికారులుతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ శాఖ అధికారి శీలం రామి రెడ్డి విద్యుత్ చేసి విద్యుత్తును పునరుద్ధరించారు. ఈ సందర్భంగా లింగాల గ్రామస్తులు విద్యుత్ శాఖ కు ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడా, సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి

-క్రీడల్లో ప్రతిభ కనబరిచి గుర్తింపు తెచ్చుకోవాలి
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
-ప్రగతి మైదానంలో
సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే





**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్‌:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించి సమాజంలో తగిన గుర్తింపు తెచ్చుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో సిఎం కప్ జిల్లాస్థాయి క్రీడలను బుధవారం కూనంనేని ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగాఏర్పాటైన సభలో కూనంనేని మాట్లా డుతూ ఎంచుకున్న క్రీడల్లో నైపుణ్యాన్ని సంపాదించుకొని విజయాలు సాధించాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తే తగిన గుర్తింపు లభి స్తుందని, ఉద్యోగవకాశాల్లో క్రీడాకారులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడా, సంస్కృతి రంగాల వైపు ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న సృజనా త్మకతను వెలికితీసి సమాజానికి పరిచయం చేయాలన్నారు. సిఎం కప్ జిల్లాస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీల్లో స్థానం సంపా దించుకొని జిల్లాకు పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ వైస్ చైర్మన్ షేక్ సాబీర్‌పాషా, ఎంఈవో దయాళ్, మున్సిపాల్ కమీషనర్ శేషాంజన్ స్వామి, సిపిఐ వార్డు కౌన్సి లర్లు బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంఘాల ఆందోళన

-మోహన్‌బాబుపై చర్యలకు డిమాండ్
-సిపికి వినతి పత్రం ఇచ్చిన ఐజెయు
-ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు







**ప్రజాపక్షం/ఖమ్మం :** సినీ నటుడు, నిర్మాత మోహన్‌బాబు జర్నలిస్టుల పట్ల వ్యవహరించిన ధోరణికి నిరసనగా టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఖమ్మంలో ఐజెయు ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించి సిపి సునీల్ దత్‌కు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఎల క్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదు లు మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల మోహన్‌బాబు వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్లేకార్డులు చేబూని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలి యజేసిన అనంతరం ఆందోళనకారులను ఉద్దేశించి వారు మాట్లా డుతూ జర్నలిస్టులకు రక్షణ లేకుండాపోతుందని సమాజంలో గుర్తింపు పొందిన వారు సైతం అవగాహన లేకుండా దాడులకు పాల్పడడం శోచ నీయమన్నారు. టివి9, టివి 5, జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహ న్‌బాబుపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఖమ్మం నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపా రావు, చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు శివానంద, మోహినుద్దీన్, జనార్ధానాచారి, భూపాల్, అయ్యప్ప, మహేందర్, వేణుగోపాల్, కళ్యాణ్, రమేష్, ఉపేందర్‌రెడ్డి, నామ పురుషోత్తం, సాయి శ్రీధర్, ఆల స్యం అప్పారావు, సుధాకర్, సంపత్, గణేష్, పృథ్వీ, వినయ్, ఫయాజ్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టిజెఎఫ్ ఆధ్వర్యంలో విలేకరులపై దాడికి నిరసనగా ఖమ్మంలో ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం నుండి అంబే ద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆందోళనకారులను ఉద్దేశించి టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లా డుతూ పోలీస్ అధికారులు తక్షణం జోక్యం చేసుకుని మోహన్‌బాబు, ఆయన అనుచరులపై తక్షణం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించా లని డిమాండ్ చేశారు. మోహన్‌బాబు జర్నలిస్టులపై దాడి చేయడం హేయమని ఆదినారాయణ తెలిపారు. జర్నలిస్టులపై దాడులు కొనసా గితే ఆందోళనను తీవ్ర తరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిర్రా రవి, నాయకులు వై. సాంబ శివరావు, నాగేంధర్, రజ నికాంత్, ప్రశాంతరెడ్డి, రమేష్, కోటేశ్వరరావు, జగదీష్, అశోక్, చక్ర వర్తి, జానిపాషా, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించండి

కలెక్టర్‌కు ఏఐటియుసి వినతి



**ప్రజాపక్షం/ఖమ్మం :** మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. 23 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికుల నుంచి ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడు తుందని ఆరోపించారు. అతి తక్కువ వేతనంతో పనిచేసే కార్మికులు ఎవ రైనా ఉంటే వారు మధ్యాహ్న భోజన కార్మికులేనని వినతి పత్రంలో పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మికుల పట్ల వివక్షప్రదర్శిస్తు న్నారని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు.కనీస వేతనం క్రింద రూ. 26వేలు చెల్లించడంతోపాటు పెండింగ్‌లో ఉన్న మెనూ ఛార్జీ లను, కొడిగుడ్ల బిల్లులు, అల్పాహార బిల్లులు, గౌరవ వేతనాన్ని విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏడు నెలలుగా వేతనం పెండిం గ్‌లో పెట్టారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10వేలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, ఇజ్జగాని వెంకటమ్మ, జక్కంపూడి వెంకటలక్ష్మి, రాజ్య లక్ష్మి, శిరోమణి, సీత, పార్వతమ్మ, వెంకట్రామ్మ, భారతి, వరలక్ష్మి, రంగమ్మ, కనకమ్మ, తిరపతమ్మ తదితరులు ఉన్నారు. వినతి పత్రానికి ముందు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.

# రేపు సిపిఐ కౌన్సిల్, కార్యవర్గ సమావేశం

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 13న ఉదయం 10 గంటలకు ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. 12 గంటలకు కౌన్సిల్ సమావేశం ప్రారంభమ వుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీని యర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు హాజరవుతారని సురేష్ తెలిపారు. పార్టీ సభ్యత్వం, పార్టీ ఆవిర్భావ దినోత్సవం, నల్గొండ సభ తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని సురేష్ తెలిపారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఆమోదించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు ఏర్పాటు చేయడం సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని తిరుమ లాయపాలెం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని తాళ్ళచెరువు గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల మనో భావాలు దెబ్బతీసేలా,ప్రజల ఆకాంక్షలకి విరుద్ధంగా తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం అవి వేకమైన చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్,కూసుమంచి,నేలకొండపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, వేముల వీరయ్య, ఉన్నం బ్రహ్మయ్య, డిసిసిబిబి డైరెక్టర్ చావా వేణు గోపాల కృష్ణ, మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు మానుకొండ రాజా, మాజీ జెడ్పిటిసి వరప్రసాద్, ఆర్మీ రవి, షేక్ చందు, వెంక టేశ్వర్లు, పోలేపొంగు వెంకటేశ్వర్లు, పాషా, యాదగిరి, రామచంద్రు, శ్రీనివాస్, వెంకన్న, శ్రీని వాస్, జగదీష్, మహేందర్ నాద్, మంచా నాయక్, ఉపేందర్ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఏన్కూరుః** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆరో విద్యా మహాసభ లను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి డివిస్.నాగేశ్వరరావు కోరారు. స్థానిక ఎంఆర్‌సి భవనం నందు విద్యా మహాసభల పోస్టర్లను మండల విద్యాశాఖ అధికారి హెచ్.శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణకు తీర్మానాలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ నెల14,15 తేదీల్లో బాలికోన్నత పాఠశాల సత్తుపల్లి నందు జరిగే జిల్లా ఆరో విద్యా మహాస భలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిధులుగా వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు సభ్యులు మట్టా రాగమయి, దయానంద్, మున్సిపాల్ చైర్మన్ కూసంపూడి మహేష్, రాష్ట్ర ప్రధానకార్య దర్శి చావా రవి, ఉపాధ్యక్షులు సిహెచ్.దుర్గాభవాని తదితరులు హాజరవుతారని తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.రామ్‌చంద్, ఎం.పుల్లయ్య, ఉపాధ్య క్షులు శ్రీదేవి, జె.పుల్లయ్య, రాఘవరావు, రాధాకృష్ణ, నర్సింహారావు, నాగేశ్వరరావు, కెజిబివి ఎస్.వో.లావణ్య, హెచ్‌ఎంజి నాగరాజు, రవి, శంకర్‌రావు, హతిరామ్, శోభన్, శ్యామల, చందర్‌రావు, రమేష్, శ్రీరాం, సింగ్యా, ఉషశ్రీ, సౌందర్య పాల్గొన్నారు.

# వైరాలో టీ వరల్డ్, టీ స్టాల్ ప్రారంభం



**ప్రజాపక్షం/వైరాః** వైరాలో తల్లాడ జాతీయ రహదారి ప్రక్కన ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉత్తరంగా ఏర్పాటు చేసిన టీ వరల్డ్ టీ స్టాల్‌ను బిఆర్ఎస్ మండల నాయకులు బాణాల వెంకటే శ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాణాల వెంకటేశ్వర్ల మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన టీ వరల్డ్ వారికి చేయూతను అందించి వారి వ్యాపార అభివృద్ధికి చేయూతను అందించాలని అన్నారు. నిర్వాహకులు నాగెండ్ల సుబ్బా రావు మాట్లాడుతూ ప్రస్తుతం రకరకాల ఫ్లేవర్స్‌తో చాయ్‌లు అందుబాటులోకి వచ్చాయని, రూ.10ల నుంచి రూ.100ల వరకు ధరల్లో టీ అందుబాటులో ఉందని అన్నారు. బెల్లం టీ అందించడం మా ప్రత్యేకత అని, బెల్లం టీలో రకరకాల ఫ్లేవర్స్‌తో అందుబాటులో ఉందని, బెల్లం టీ తీసుకోవడం ప్రతిఒక్కరికి ఆరోగ్యానికి మంచిదని అన్నారు. స్థానికులు ఇతర ప్రాంతా లకు వెళ్లేవారు మా టీ వరల్డ్ టీ స్టాల్‌ను దర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ స్టాల్ నిర్వా హకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సిపిఎం 22వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** ఈ నెల 18, 19 తేదీలలో సత్తుపల్లిలో జరిగే సిపిఎం 22వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి. బుధవారం స్థానిక రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శీలం సత్యనారాయణ మాట్లాడుతూ 22వ జిల్లా మహసభలు విజయవంతానికి పార్టీ శ్రేణులంతా కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా డిసెంబర్ 18న ప్రారంభమయ్యే మహాసభకు సూచికగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 500 మంది డెలిగేట్స్ హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో మోరంపూడి పాండురంగారావు, కొలికపోగు సర్వేశ్వరరావు, రావుల రాజబాబు, మోరంపూడి వెంకట్రావు, రమేష్, వలి, కుమారి, ఝాన్సీ, రాము, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.